క్లుప్తంగా

సమాచారం అందించండి

మల్హర్: మానేరు నదిలో గుర్తు తెలియని మృతదేహాలు కొట్టుకు వచ్చినట్లు కనిపిస్తే పోలీసులకు సమాచారం అందించాలని కొయ్యూరు ఎస్సై వడ్లకొండ నరేష్ మండల ప్రజలను శుక్రవారం ప్రకటనలో కోరారు. వరదల కారణంగా మానేరు నది ఉపొంగి ప్రవహిస్తుందని అన్నారు. కాగా ఎగువ నుంచి మానేరులో గుర్తు తెలియని మృతదేహాలు కొట్టుకవచ్చినట్లు కనబడితే ఫోన్ నంబర్ 87126 58118, 87126 58140లకు సమాచారం అందించాలని ఎస్సై తెలిపారు.

పలిమెలకు రాకపోకల నిలిపివేత



మహదేవపూర్: గోదావరి, ప్రాణహిత నదులు ఉప్పొంగి ప్రవహిస్తుండడంతో మండలంలోని పెద్దంపేట వద్ద వాగు గోదావరి వరదతో రోడ్డు నిండిపోయి పలిమెల మండలానికి రాకపోకలు నిలిచిపోయాయి. దీంతో మహదేవపూర్ తహసీల్దార్ మాధవి ఆధ్వర్యంలో శుక్రవారం రోడ్డుకు ట్రాక్టర్‌ను అడ్డుగా పెట్టి హెచ్చరిక బోర్డును ఏర్పాటు చేశారు. ఎస్సై రాజ్‌కుమార్ భావనిసేన్, నాయబ్ తహసీల్దార్ కృష్ణ, సర్పంచ్ విలాస్‌రావు, తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల్లో అధికారుల పర్యటన

పలిమెల: మండలాన్ని వరద చుట్టేయడంతో పోలీస్, రెవెన్యూ, పంచాయతీ రాజ్ అధికారులు నిత్యం ఆయా గ్రామాల్లో పర్యటిస్తూ ప్రజలు బయటికి వెళ్లవద్దని హెచ్చరికలు జారీ చేస్తున్నారు. శుక్రవారం లెంకలగడ్డ వద్ద వరద ఉధృతిని కాటారం డీఎస్పీ రామ్మోహన్‌రెడ్డి సిబ్బందితో కలిసి సందర్శించారు. అదే విధంగా ఎస్సై అరుణ్, ఎంపీడీఓ ప్రకాష్‌రెడ్డి, తహసీల్దార్ స్రవంతి లెంకలగడ్డ, ముకునూరు వద్ద నీటి ఉధృతిని పరిశీలించారు.

గోదావరికి హారతి



పలిమెల: వరదలు తగ్గాలని మండల కేంద్రానికి చెందిన పలువురు మహిళలు గోదారమ్మకు శుక్రవారం హారతి ఇచ్చారు. వరద తగ్గే విధంగా చూడాలని వేడుకుంటూ గోదావరిలో దీపాలు వదిలారు.

రూ.10లక్షల ఆర్థిక సాయం



భూపాలపల్లి అర్బన్: మండలంలోని మోరంచపల్లి గ్రామంలో నీటి మునిగిన గ్రామ ప్రజలకు అత్యవసర సాయం కింద జీఎంఆర్‌ట్రస్ట్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణరెడ్డి సోదరుడు గండ్ర భూపాల్‌రెడ్డి గ్రామానికి రూ.10లక్షల ఆర్థిక సాన్ని అందించారు. రూ.10లక్షల చెక్కును గ్రామస్తుల సమీక్షంలో ఎమ్మెల్యేకు శుక్రవారం అందజేశారు.

సరుకుల పంపిణీ

చిట్యాల: మండలంలోని ముచినిపర్తి గ్రామ శివారు వెంకటేశ్వరపల్లి గ్రామంలో ఇళ్లలోకి నీరు చేరి ఇంట్లోని వస్తువులు మొత్తం తడిపోయాయి. దీంతో గ్రామస్తులకు సర్పంచ్ నందికొండ కవిత పాపిరెడ్డి ఆధ్వర్యంలో జెడ్పీటీసీ గొర్రె సాగర్ చేతుల మీదుగా శుక్రవారం నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు.

ఒకరికి గాయాలు

మహదేవపూర్: రోడ్డు ప్రమాదంలో ఒకరికి గాయాలైన సంఘటన మండల కేంద్రంలో జాతీయ రహదారిపై శుక్రవారం చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. మద్యం మత్తులో ఉన్న పోనుగొటి వీరబ్రహ్మం (52) జాతీయ రహదారి మోటార్ సైకిల్‌పై వెళ్తున్నాడు. ఈ క్రమంలో గేదె ఢీకొట్టడంతో గాయాలయ్యాయి. మహదేవూర్ సామాజిక ఆస్పత్రికి తీసుకెళ్లి మెరుగైన వైద్యం కోసం వరంగల్ ఎంజీఎంకు తరలించారు. వీరబ్రహ్మం గొరికొత్తపెల్లి మండలం జగ్గయ్యపేట గ్రామం కాగా మహదేవపూర్‌లో నివాసం ఉంటున్నాడు.

గుండెపోటుతో కారోబార్ మృతి

టేకుమట్ల(రేగొండ): రేగొండ మండలంలోని పెద్దంపల్లి గ్రామ పంచాయతీ కారోబార్‌గా విధులు నిర్వర్తిస్తున్న ఎరబాటి రాజు(40) శుక్రవారం గుండెపోటుతో మృతి చెందాడు. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం .. ఆరు నెలలుగా వేతనాలు రాకపోవడంతో పాటు, 22 రోజులుగా గ్రామ పంచాయతీ సిబ్బంది సమ్మె చేస్తుండడం, ప్రభుత్వం నుంచి స్పందన రాకపోవడంతో దిగులుగా ఉండే వాడని తెలిపారు. ఈ క్రమంలో మనస్తాపంతోనే గుండెపోటుకు గురయ్యారని పేర్కొన్నారు. రాజు మృతిపై రేగొండ మండల గ్రామ పంచాయతీ సిబ్బంది సంతాపం ప్రకటించారు.

వర్షం మిగిల్చిన నష్టం!

జిల్లా వ్యాప్తంగా కురిసిన భారీ వర్షం ప్రజలకు తీరని నష్టం మిగిల్చింది. శుక్రవారం కొంచెం వరద ఉధృతి తగ్గినా ప్రజలు నానా ఇబ్బందులు పడ్డారు. రోడ్లు ధ్వంసం అవడంతో చాలా గ్రామాలకు రాకపోకలు స్తంభించాయి. పంట పొలాల్లో ఇసుక మేటలు వేయడంతో పాటు పంటలు నీట మునిగిపోయాయి. విద్యుత్ స్తంభాలు, ట్రాన్స్‌ఫార్మర్లు కొట్టుకుపోవడంతో పలు చోట్ల విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. ఇళ్లు ధ్వంసమై పలువురు నిరాశ్రయులుగా మిగిలారు.

-సాక్షి నెట్‌వర్క్

మొగుళ్లపల్లి: పోతుగల్లు-ఇప్పలపల్లి రోడ్డు..



భూపాలపల్లి అర్బన్: కూలిపోయిన ప్రహరీ



భూపాలపల్లి అర్బన్: ఇంట్లోకి కొట్టుకువచ్చిన ఒండ్రు మట్టి



మొగుళ్లపల్లి: దెబ్బతిన్న ట్రాన్స్‌ఫార్మర్





టేకుమట్ల: పునరావాస కేంద్రంలో బాధితులతో ఎంపీటీసీ సంగీ రవి



గణపురం: నగరంపల్లి వద్ద ధ్వంసమైన రోడ్డు



మల్హర్: కొట్టుకుపోయిన ట్రాన్స్‌ఫార్మర్



ధ్వంసమైన మొగుళ్లపల్లి-నవాబుపేట రోడ్డు



గణపురం: వంగపెల్లి చెరువు మత్తడి వద్ద గండి కొడుతున్న అధికారులు



మహాముత్తారం: కొర్లకుంటలో నేలమట్టమైన ఇల్లు



కాటారం: గుండ్రాత్‌పల్లిలో నీట మునిగిన పంట పొలం



భూపాలపల్లి అర్బన్: మోరంచపల్లిలో కొట్టుకుపోయిన జాతీయ రహదారి



మొగుళ్లపల్లి: అంకుషాపూర్-మేదరమెట్ల రోడ్డు..



మొగుళ్లపల్లి: కోతకు గురైన ఆకినపల్లి రోడ్డు



టేకుమట్ల: వరదలో చిక్కుకుని మృతి చెందిన ఆవు



భూపాలపల్లి అర్బన్: విరిగిపడిన విద్యుత్ స్తంభం



గణపురం: మునిగిన ట్రాక్టర్‌ను బయటకు తీస్తున్న రైతులు

ప్రభుత్వ నిర్లక్ష్యంతో నష్టం

- మానేరు ప్రాంతంలో కరకట్టలు నిర్మించాలి
- మంథని ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు

మల్హర్: ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగానే రైతులు తీవ్రంగా నష్టపోయారని ఏఐసీసీ కార్యదర్శి, మంథని ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు ఆరోపించారు. మండలంలోని తాడిచర్ల గ్రామంలో మానేరు పరివాహక ప్రాంతాన్ని, వరదల కారణంగా నష్టపోయిన పంట పొలాలను శుక్రవారం పరిశీలించి రైతులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో శ్రీధర్‌బాబు మాట్లాడారు. రాబోయే రోజుల్లో రైతులకు నష్టం జరగకుండా ప్రభుత్వం ప్రత్యామ్నాయ చర్యలు తీసుకోవాలన్నారు. మానేరు పరివాహక ప్రాంతాల్లో కరకట్ట నిర్మించాలని డిమాండ్ చేశారు. దీంతో రైతులకు తక్కువ నష్టం జరిగే అవకాశం ఉందని తెలిపారు. తాడిచర్ల, మల్లారం, పీవీనగర్, వల్లెకుంట, చిన్నతూండ్ల గ్రామాల్లో 700 ట్రాన్స్‌ఫార్మర్లు, 800కు పైగా కరెంట్ స్తంభాలు వరదలో కొట్టుకుపోయాయని చెప్పారు. ప్రతీ సంవత్సరం వరదల కారణంగా పంట నష్టం జరుగుతూనే ఉందన్నారు. ఇప్పటివరకు రైతులకు పంట నష్ట పరిహారం ఇవ్వ లేదన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు అయిత ప్రకాశ్‌రెడ్డి, ఎంపీపీ చింతలపల్లి మల్హల్‌రావు, కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు దండు రమేష్, సర్పంచ్ రాజునాయక్, తాడిచర్ల గ్రామశాఖ అధ్యక్షుడు కేసారపు చంద్రయ్య, బొబ్బలి రాజు, ఆర్నీ ఉదయ్, రాజసమ్మయ్య, మొండి పాల్గొన్నారు.



మానేరును పరిశీలిస్తున్న శ్రీధర్‌బాబు

నీట మునిగిన వెంకటేశ్వర్లపల్లె

చిట్యాల: మండలంలోని ముచినిపర్తి గ్రామ శివారు వెంకటేశ్వర్లపల్లె భారీ వర్షంతో ప్రతి ఇళ్ల దర్వాజల వరకు నిండామునిగింది. మండలంలోని ముచినిపర్తి గ్రామ శివారు వెంకటటేశ్వర్లపల్లె గ్రామం మండలానికి చిట్టచివరన ఉంది. కాగా భారీ వర్షంతో మండలం కాకర్లపల్లె గ్రామ ఊర పెద్ద చెరువు కట్ట తెగిపోయింది. దీంతో వరద నీరు వెంకటేశ్వర్లపల్లె అనుకుని గోపాలపూర్ గ్రామం దొమ్మటిపల్లె చెరువులోకి వెళ్లింది. కాగా దొమ్మటిపల్లె చెరువు వద్ద అదే గ్రామానికి చెందిన ముదిరాజ్‌లు చెరువులోని చేపలు బయటకు పోకుండా ఇనుప కంచె వేశారు. దీంతో కంచెకు ముళ్ల తీగలు, చెత్తాచెదారం తట్టుకుని వరద నీరు పోకుండా ఆపేసిందని బాధితులు పేర్కొన్నారు. నీటి ఉధృతి పెరగడంతో వెంకటేశ్వర్లపల్లె గ్రామంలో ఐదు మీటర్ల ఎత్తు మేరకు ప్రతి ఇంట్లోకి నీరు చేరింది. ఇంట్లోని వస్తువులు, బియ్యం, దుస్తులు పూర్తిగా తడిసిముద్దయ్యాయి.



బోరున విలపిస్తున్న మహిళ

రోడ్లకు మరమ్మతులు

టేకుమట్ల: మండలంలోని వెంకట్రావుపల్లి-బూర్నపల్లి శివారులో ప్రధాన రోడ్డు పూర్తిగా వర్షానికి ధ్వంసమైంది. దీంతో శుక్రవారం ఎస్సై చల్ల రాజు సిబ్బందితో కలిసి రోడ్డు మరమ్మతు చేపట్టారు. ఏఎస్సై అమరేందర్‌రెడ్డి, హెడ్ కానిస్టేబుల్ చంద్రశేఖర్, కానిస్టేబుల్ సుమన్, రంజిత ఉన్నారు.

రోడ్డుకు తాత్కాలిక మరమ్మతు

మొగుళ్లపల్లి: మండలంలోని రంగాపురం-ఇస్సిపేట గ్రామాల మధ్య గల ఆర్అండ్‌బీ రోడ్డు ప్రధాన రహదారి ఇటీవల కురిసిన భారీ వర్షాలతో కోతకు గురైంది. దీంతో ఎస్సై శ్రీధర్, జెడ్పీటీసీ సదయ్య, వైస్ ఎంపీపీ రాజేశ్వర్‌రావు స్పందించి శుక్రవారం మొరం పోయించి మరమ్మతు చేయించారు.

చిట్యాల: ఆరు రోజులుగా కురుస్తున్న వర్షాలకు ప్రధాన రోడ్లు కోట్టుక పోవడంతో వాహనదారులు అనేక ఇబ్బందులు పడ్డారు. దీంతో మండలంలోని జడల్‌పేట, చిట్యాల ప్రధాన రోడ్లకు తాత్కాలిక మరమ్మతు చేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ గొర్రె సాగర్, తహసీల్దార్ సుమన్, ఎస్సై రమేష్, మండల పార్టీ అధ్యక్షుడు ఆరెపల్లి మల్లయ్య, ఎంపీఓ రామకృష్ణ, స్థానిక సర్పంచ్ పూర్ణ చందర్, తదితరులు పాల్గొన్నారు.



మరమ్మతు చేయిస్తున్న ఎస్సై చల్ల రాజు

108లో ప్రసవం



భూపాలపల్లి రూరల్: 108 వాహనంలో గర్భిణి ప్రసవించిన సంఘటన శుక్రవారం మండలంలోని రాంపూర్‌లో చోటుచేసుకుంది. వివరాలు ఇలా ఉన్నాయి.. ములుగు జిల్లా తాడ్వాయి మండలం బక్కయ్యపేటకు చెందిన తెల్లం ఎర్రమ్మకు పురిటి నొప్పులు రావడంతో 108కు సమాచారం అందించారు. ములుగు జిల్లా నుంచి 108 వెళ్లలేక పోవడంతో, భూపాలపల్లి 108 సిబ్బంది బక్కయ్య పేటకు వెళ్లారు. రోడ్డు సౌకర్యం సరిగా లేకున్న స్టాఫ్ సుమారు ఒక కిలోమీటర్ నడుచుకుంటూ వెళ్లి ఎర్రమ్మను అంబులెన్స్‌లో తీసుకుని వస్తుండగా రాంపూర్ వద్ద ఎర్రమ్మకు 2.5 కేజీల మగబిడ్డకు జన్మనిచ్చింది. తల్లిబిడ్డ సురక్షితంగా ఉన్నారని 100 పడకల ఆస్పత్రిలో అడ్మిట్ చేసినట్లు 108, 102 భూపాలపల్లి, ములుగు జిల్లాల మేనేజర్ నరేష్ తెలిపాడు.

ప్రమాదపుటంచున పెద్దాపూర్ చెరువు

భూపాలపల్లి రూరల్: ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు భూపాలపల్లి మండలంలోని పెద్దాపూర్ గ్రామానికి చెందిన చెరువు కట్ట రెండు వేర్వేరు స్థలాల్లో కోతకు గురై లోపల నుంచి ఊటగా బయటకు వస్తున్నట్లు గ్రామస్తులు చెబుతున్నారు. తక్షణమే అధికారులు స్పందించి మరమ్మతు చేయాలని లేదంటే భారీ గండిపడి రైతులకు నష్టం జరుగనుందని అంటున్నారు.

విద్యుత్ సబ్‌స్టేషన్ పరిశీలన

మల్హర్: మండలంలోని మల్లారం గ్రామంలో విద్యుత్ సబ్‌స్టేషన్‌ను భూపాలపల్లి విద్యుత్‌శాఖ ఎస్ఈ బానోతు మల్సూరు నాయక్ శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా వరద కారణంగా ధ్వంసమైన విద్యుత్ పరికరాలను పరిశీలించి, సిబ్బందిని వివరాలు అడిగి తెలుసుకున్నారు. యుద్ధ ప్రతిపాదికన మరమ్మతులు చేపట్టాలని సిబ్బందిని ఆదేశించారు. డీఈ నాగరాజు, ఏడీ నాగరాజు, ఏఈ సంపత్ పాల్గొన్నారు.

పునరావాస కేంద్రం పరిశీలన



బాధితులతో మాట్లాడుతున్న జెడ్పీచైర్‌పర్సన్

కాళేశ్వరం: మహదేవపూర్ మండలం కాళేశ్వరంలో గోదావరి, ప్రాణహిత నదులు ఉగ్రరూపం దాల్చడంతో ముంపునకు గురైన పూస్కుపల్లి గ్రామస్తులను పునరావాస కేంద్రానికి తరలించారు. దీంతో శుక్రవారం జిల్లా జెడ్పీచైర్‌పర్సన్ జక్కు శ్రీహర్షిణిరాకేష్‌లు బాధితులను పరామర్శించారు. అనంరతం గోదావరి ఉధృతిపై సమీక్షించారు. ఆమె వెంట గుడాల అరుణ, మహదేవపూర్ సర్పంచ్ శ్రీపతి బాపు, అలీంఖాన్, సల్మాన్, గీతా, శ్రీహరిలు ఉన్నారు.

ప్రజలు అప్రమత్తంగా ఉండాలి



చిన్న కోడెపాక చెరువును పరిశీలిస్తున్న ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి, గండ్ర జ్యోతి



మొగుళ్లపల్లి: రోడ్డును పరిశీలిస్తున్న మధుసూదనాచారి

టేకుమట్ల(గోరికొత్తపల్లి)/ గణపురం: అధిక వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాని ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి సూచించారు. శుక్రవారం రేగొండ మండలంలోని దమ్మన్నపేట చెరువు మత్తడిని, అలాగే గోరికొత్తపల్లి మండలంలోని చెన్నాపూర్ చెరువు గండి పడగా గణపసముద్రం చెరువు పెద్దఎత్తున మత్తడి పోస్తుండడంతో బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు గండ్ర జ్యోతితో కలిసి ఎమ్మెల్యే సందర్శించారు. చెన్నాపూర్ చెరువు గండికి కారణమైన చేపల చెరువు కాంట్రాక్టర్, సంబంధిత అధికారులపై చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌ను కోరారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. చిన్నకోడెపాక చెరువు తెగడం వల్ల సుమారు 500 ఎకరాల్లో పంట నష్టం వాటిల్లిందని, అధికారులతో పంట నష్ట అంచనా చేయించి పరిహారం అందేలా కృషి చేస్తానన్నారు. మండల అధ్యక్షుడు అంకం రాజేందర్, మటిక సంతోష్, వివిధ గ్రామాల సర్పంచ్, ఎంపీటీసీలు ఉన్నారు.

దెబ్బతిన్న రోడ్ల పరిశీలన

మొగుళ్లపల్లి: వర్షంతో మండలంలో దెబ్బతిన్న మొగుళ్లపల్లి-నవాబుపేట, ముల్కలపల్లి-కోర్కిశాల రోడ్లను ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదనచారి శుక్రవారం పరిశీలించారు. అలాగే మండలంలోని అంకుషాపూర్ గ్రామంలో ఇళ్లలోకి వరద నీరు చేరిన కుటుంబాలను పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఆయన వెంట సర్పంచ్ చదువు అన్నారెడ్డి, ఎంపీటీసీ ఎర్రబెల్లి వనితపున్నం చందర్‌రావు, సర్పంచ్‌లు పెంతల రాజేందర్, కోనుకటి అరవింద్, కొడారి సునితరమేష్, నాయకులు ఎలేటి నర్సింహరెడ్డి తదితరులు ఉన్నారు.

అనవసరంగా బయటకు రావొద్దు

- ఎస్పీ పుల్లా కరుణాకర్
- అన్నారం బ్యారేజీ, గోదావరి ఉధృతి పరిశీలన

కాళేశ్వరం: భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో వాగులు, చెరువుల్లోకి భారీగా వరదనీరు చేరుతుందని, బ్యారేజీలు, గోదావరి ఉధృతంగా ప్రవహిస్తుందని వాటి పరిసరాల్లోకి ప్రజలు అనవసరంగా రావొద్దని ఎస్పీ పుల్లా కరుణాకర్ తెలిపారు. శుక్రవారం ఆయన మహదేవపూర్ మండలం అన్నారం (సరస్వతీ)బ్యారేజీని పరిశీలించారు. అక్కడి ఇంజనీర్లతో వరద ఉధృతిని సమీక్షించారు. ఎగువ నుంచి వరద పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. అక్కడి నుంచి నేరుగా పూస్కుపల్లి గ్రామాన్ని చుట్టిముట్టిన వరదను చూశారు. కాళేశ్వరం పుష్కర ఘాటు వద్ద మహారాష్ట్ర నుంచి తరలివస్తున్న ప్రాణహిత నది, ఇటు గోదావరి, మానేరుల నుంచి వచ్చే వరదను పరిశీలించారు. కాళేశ్వరంలో ఏర్పాటుచేసిన పునరావాస కేంద్రాన్ని పరిశీలించి పూసుకపల్లి గ్రామస్తులతో మాట్లాడారు. అనంతరం విలేకర్లతో మాట్లాడారు. లోతట్టు ప్రాంతాల ప్రజలు పునరావాస కేంద్రాల్లో ఉండాలని.. అధికారులకు సహకరించాలన్నారు. ఎవరికైనా ఇబ్బంది కలిగితే పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. ఆయన వెంట డీఎస్పీ రామ్మోహన్‌రెడ్డి, సీఐలు కిరణ్, రంజీత్, ఎస్సై లక్ష్మణ్‌రావు ఉన్నారు.

సాక్షి
సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.
వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు
వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు
శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు
అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.
జయశంకర్ భూపాలపల్లి : 9951602872
Office mail : wglsakshiadvt@gmail.com

సాక్షి
పాఠక మహాశయులకు విజ్ఞప్తి
మీకు సాక్షి దినపత్రిక అందడంలో ఏమైనా ఇబ్బందులున్నా, లేక సాక్షికి బదులుగా ఇతర దిన పత్రికలు వేస్తున్న యెడల ఈ ఫోన్ నంబర్లకు ఉదయం 7.00 గం॥ల నుండి రాత్రి 8.00 గం॥ల లోపు తెలుపగలరు. వెంటనే తగు చర్యలు తీసుకోబడును.
ఎ. మహేష్ (S.R) : 9505555291
కె. సుధాకర్ (ACO) : 9177258410